శాకంబరి అలంకరణలో అమ్మవారు

పెదమడూరులో శాకంబరీ ఉత్సవాలు

దేవరుప్పుల, జూలై 18 : పెదమడూరులోని నాగేశం మహదేవ ఆలయంలో గురువారం శాకంబరీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అర్చకుడు మూటకోడూరు శ్రీనివాస శర్మ అమ్మవారిని శాకంబరీగా అలంకరించి, పంచామృతాలతో అభిషేకం, పూజలు చేశారు. గ్రామానికి చెందిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, సొప్పరి వీరయ్య సహకారంతో పూజలు చేసినట్లు అర్చకుడు తెలిపారు. గ్రామంలోని భజన మండలి సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై భజనలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. రామదాసు భజన మండలి అధ్యక్షుడు మాన్యపు సిద్దేశ్వర్, మహదేవ భజన మండలి అధ్యక్షుడు మలిపెద్ది నర్సయ్య, పట్టూరి శేఖర్, కొమురగాని పద్మ, భగవద్గీత భజన మండలి అధ్యక్షుడు శ్రీనివాస్, చెరకు రవి, బ్రహ్మచారి,బుక్క రమేశ్, ఊడుగుల ప్రభాకర్, నాయకుపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కబ్జా భూమిలో నిరసన

జనగామ రూరల్, జూలై18 : తన భూమిని కబ్జా చేసిన వ్యక్తికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. గ్రామంలోని సర్వే నంబర్ 154లో తనకు మూడు ఎకరాల భూమి ఉందని, ఈ భూమిని అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిర్ర హనుమంతరెడ్డి దౌర్జన్యంగా కబ్జా చేసి, పోలీసులతో బెదిరింపులు, అక్రమ కేసులు పెట్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు గురువారం తన వ్యవసాయ భూమిలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన భూమిని అక్రమంగా అక్రమించుకున్న హనుమంతరెడ్డికి జనగామ సీఐ రఘుపతిరెడ్డి అనుకూలంగా ఉంటూ తనను వేధిస్తున్నాడని ఆరోపించారు. దీన్ని ప్రశ్నించిన కొంతమంది గ్రామస్తులపై కేసులు పెట్టి వేధిస్తున్నాడని తెలిపారు. ఈ భూమిపై కోర్టు స్టేఆర్డర్ ఇచ్చిందని, అయినా కూడా పోలీసులు సివిల్ కేసులో జోక్యం చేసుకోవడంపై మండిపడ్డారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకొని తనకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

20లోగా కేయూలో హాస్టళ్లు ఖాళీ చేయాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : కేయూలో పీజీ రెండో సంవత్సరం పరీక్షలు ముగిసిన విద్యార్థులు ఈ నెల20లోగా హాస్టళ్లు ఖాళీ చేసి, గదుల తా ళాలు కేర్ టేకర్‌కు అప్పగించాలని యూనివర్సిటీ హాస్టళ్ల డైరెక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. పాటించని వారి గదులకు తాళాలు వేస్తామని, తర్వాత పరిణామాలకు సిబ్బంది బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్య

- ఆటపాటలతో పిల్లలకు చదువు
- ప్రత్యేక పుస్తకాలు, యూనిఫాం సరఫరా
- ఇప్పటికే టీచర్లకు శిక్షణ పూర్తి

బచ్చన్నపేట, జూలై 18 : అంగన్‌వాడీ స్థాయి నుంచే చిన్నారులకు మరింత నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందించాలని నిర్ణయించింది. చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తూ, బొమ్మలు, పాటల రూపంలో విద్య అందించనున్నారు. ఈ ఏడాది నుంచి పాఠ్య పుస్తకాల ద్వారా విద్యా బోధన చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా 3 నుంచి ఆరేళ్ల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలన్నది ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలోనే విద్యార్థుల కోసం కొత్త రకం పాఠ్య పుస్తకాలను రూపొందించారు. ఏ నెలలో ఏమేమి బోధించాలనే విషయాన్ని సైతం ముద్రించారు. ఈ మేరకు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ సైతం ఇచ్చారు.

జిల్లాలో టీచర్లకు శిక్షణ పూర్తి..

జనగామ జిల్లాలో మూడు ప్రాజెక్టుల పరిధిలోని 12 మండలాల్లో పని చేస్తున్న 674 మంది టీచర్లకు శిక్షణ పూర్తిచేశారు. 19 బ్యాచ్‌లుగా విభజించి, ఒక్కో బ్యాచ్‌లో 35 మందితో మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ ఇచ్చారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు ముఖ్య అంశాలను నేర్చుకున్నారు. పిల్లల సమగ్రాభివృద్ధిలో బాగంగా మేథోశక్తి, శారీరక అభివృద్ధి, సృజనాత్మకత అభివృద్ధి, సాంఘిక అభివృద్ధి అంశాలపై టీచర్లకు శిక్షణ అందించారు. అంతే కాకుండా అంగన్‌వాడీ కేంద్రం లోపల, బయట వాతావరణం ఎలా ఉండాలో, పిల్లల మెదడు అభివృద్ధి వయసు వారీగా ఎలా ఉంటుందో వివరించారు. ఆటపాటలతో, అంకెలతో, కథలతో, ఆంగ్ల అక్షరాలు, గణిత భావనలు సైతం వారికి ఎలా నేర్పించాలో శిక్షణ ఇచ్చారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, సరైన విధంగా తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అంతే కాకుండా పోషణలోపం ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చాలని సూచించారు. ప్రతి కేంద్రంలో పిల్లల హాజరు శాతం పెంచేలా చర్యలు చేపట్టారు. ఏ ఒక్క చిన్నారి ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా, అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చేలా టీచర్లు కృషి చేయాలని సూచించారు.

యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు

పూర్వ ప్రాథమిక విద్య అమలులో భాగంగా చిన్నారులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్స్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదే విధంగా పిల్లలకు అనుగుణంగా రెండు రకాల పాఠ్య పుస్తకాలను అంగన్‌వాడీ కేంద్రాలకు అందించారు. అందులో ప్రియదర్శిని, పూర్వ ప్రాథమిక విద్య కరదీపికలు ఉన్నాయి. చిన్నారులకు ఏ రోజు ఏ అంశాలు నేర్పించాలో, నేర్చుకునే అంశాలను పాటల రూపంలో ఎలా అందించవచ్చో ఇందులో పేర్కొన్నారు. 9 పాఠ్యాంశాలను 43 వారాల ప్రణాళికలుగా రూపొందించారు. ఈ విషయాలపై టీచర్లకు శిక్షణ అందించారు. అంగన్‌వాడీ కేంద్రాల సమయం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అరగంట సేపు ఒక్కో అంశంపై చిన్నారులకు బోధన జరిగేలా టైం టేబుల్ తయారు చేశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఇవన్నీ జరిగేలా పర్యవేక్షించాలని సూపర్‌వైజర్లకు ఆదేశాలు ఇచ్చారు.

టీచర్లు అంకితభావంతో పని చేయాలి..

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి. ప్రభుత్వ ఆశయాన్ని తప్పకుండా పాటించాలి. పూర్వ ప్రాథమిక విద్య అందించేలా ప్రణాళికలు తయారు చేశాం. ప్రతి కేంద్రంలో నాణ్యమైన బోధన అందించాలని, టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. ప్రతి విద్యార్థి చదువుపై పట్టు సాధించేలా టీచర్లు కృషి చేయాలి. రోజూ పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందించాలి. ఏడాదికి రెండు జతల యూనిఫామ్స్ అందించేలా చర్యలు తీసుకుంటున్నం. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ టీచర్లకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇచ్చాం. పిల్లలకు అన్నం తినిపించి, 9 గంటల వరకే కేంద్రానికి పంపించాలని ఆదేశాలు ఇచ్చాం. తర్వాత కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తాం.

–జయంతి, జిల్లా సంక్షేమాధికారి, జనగామ

తాళం వేసిన ఉన్న ఇంట్లో చోరీ

బంగారం, వెండి, నగదు అపహరణ

దేవరుప్పుల, జూలై 18 : మండల పరిధిలోని ధర్మగడ్డ తండా జాతీయ రహదారి పక్కన బుధవారం రాత్రి తాళం వేసి ఉన్న మూఢ జగ్‌రాం ఇంట్లో చోరీ జరిగింది. జగ్‌రాం కుటుంబం హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుడు యాకన్న ఇంటికి మంగళవారం వెళ్లింది. ఈ క్రమంలో దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలు, ఇతర సామగ్రిని చల్లా చెదురుచేసి, అందులో దొరికిన మూడు తులాల బంగారం, 50 తులాల వెండి, రూ.5 వేల నగదును దోచుకెళ్లినట్టు ఇంటి యజమాని మూఢ జగ్‌రాం తెలిపారు. కాగా, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, దేవరుప్పుల ఏఎస్సై సదానందం ఆ ఇంటిని పరిశీలించారు. వరంగల్ నుంచి క్లూస్ టీం సభ్యులు చోరీ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మీదికొండలో పేకాటరాయుళ్ల అరెస్ట్

అరెస్టు చూపుతున్న సీఐ ముస్కు రాజు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 18 : మండలంలోని మీదికొండ గ్రామంలో పేకాడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ముస్కు రాజు తెలిపారు. గ్రామంలోని అందె ఆంజనేయులు ఇంటిలో అతడితో పాటు గుర్రం ప్రభాకర్, జోగు యాకూబ్, గాదె కుమార్, జోగు రాజు, జోగు బాబు పేకాడుతున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి రూ.5,100 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, పీసీలు కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి, జూలై 18 : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. సీపీ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో కార్మిల్ కాన్వెంట్ హైస్కూల్‌లో సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్కూల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, యాకయ్య పాల్గొన్నారు.

రామస్వామి మృతదేహంపై జెండా కప్పుతున్న సీపీఎం నాయకులు

మాచర్ల రామస్వామికి నివాళి

నర్మెట, జూలై 18 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మండలంలోని హన్మంతాపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మాచర్ల రామస్వామి గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో గ్రామంలో రామస్వామి మృతదేహంపై సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ జెండాను కప్పి, నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇరిగి కృష్ణమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, బూడిద గోపి, జోగు ప్రకాశ్, చుంచు విజేందర్, ధర్మభిక్షం, ప్రజ్ఞాపురం నర్సింహులు, గుండెల్లి రాజు, కురాకుల శ్రీను, పాండ్యాల అంజయ్య, కాలువ రాములు, గొల్లపల్లి బాలరాజు, పోతరి సత్తయ్య, అంకోజు నరహరి పాల్గొన్నారు.

జవాబుదారీతనంతో పనిచేయాలి

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరులో ఎంపీటీసీలతో ఎమ్మెల్యే కడియం, ఇందిర

చిల్పూరు, జూలై 18 : ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు జవాబుదారీగా ఉండాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం చిల్పూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు అధ్యక్షతన ఎంపీటీసీల పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిర పాల్గొని ప్రజాప్రతినిధులను సత్కరించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎంపీటీసీలకు ప్రత్యేక నిధులు లేకపోవడంతో ఆశించిన మేరకు అభివృద్ధి పనులు చేయలేకపోయారన్నారు. ఐదంచెల వ్యవస్థకు బదులు, మూడంచెల వ్యవస్థ ఉంటేనే బాగుంటుందని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే, మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు, మండల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తీగాల మహేందర్, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు పోలెపల్లి రంజిత్‌రెడ్డి, ఎండీ షకీల్‌పాషా, పొన్నం శ్రీనివాస్, బొమ్మిశెట్టి బాలరాజు, మాలోత్ రాజు, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు కనుకటి రవీందర్, మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ జగన్‌మోహన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ , హెల్పర్ యూనియన్ రాష్ట్ర నేత భారతి తదితరులు

'రిటైర్మెంట్ బెనిఫిట్ జీవో విడుదల చేయాలి'

బచ్చన్నపేట, జూలై 18 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నేతలు గురువారం మహిళా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భారతి, రమాతార, కోశాధికారి వేదవతి, రాష్ట్ర నాయకురాలు కొమ్మాల ఎల్లమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శిరీష, పుష్ప, నాగలక్ష్మి, చిన్నమ్మడు, అనిత పాల్గొన్నారు.

'రైతులు జాగ్రత్తగా ఉండాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 18 : రైతుల ఖాతాలో పంట రుణ మాఫీ డబ్బులు పడడంతో సైబర్ కేటుగాళ్ల ప్రమాదం పొంచి ఉందని, సైబర్ నేరాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సీఐ ముస్కు రాజు సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాలో పంట రుణ మాఫీ డబ్బులు పడుతుండడంతో సైబర్ కేటుగాళ్లు బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేసే అవకాశం ఉందని, వాట్సాప్‌లో, టెలిగ్రామ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెస్సేజ్‌లు, లింకులకు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కరీమాబాద్, జూలై 18 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం రాత్రి 11 గంటలకు జఫర్‌గఢ్ మండలం సూరారాం గ్రామానికి చెందిన ముంజ వినయ్(24) హనుమకొండ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో బొల్లికుంట సమీపంలో లారీ ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీఐలో ప్రవేశాల గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, జూలై 18 : జిల్లాలోని ఐటీఐ కాలేజీల్లో రెండో విడుత ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 21 వరకు పొడిగించినట్లు హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ సక్రు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు http://iti.telangana.gov.inలో మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

బచ్చన్నపేట నుంచి తిరుపతికి బయలుదేరిన భక్తులు

తిరుమలకు బయలుదేరిన భక్తులు

బచ్చన్నపేట, జూలై 18 : తిరుమల తిరుపతిలో ఈ నెల 20న జరుగనున్న అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన భక్తులు తరలి వెళ్లారు. వారిలో శివరామ కృష్ణ భజన మండలి సభ్యులు చింతల బాలయ్య, ముశిని బాబుగౌడ్, వెంకటేశ్వర్లు, రాంబ్రహ్మం, కనకాచారి, భాస్కరాచారి, కనకయ్యగౌడ్, శ్రీనివాస్, భానుచందర్, సత్యనారాయణ, గోపాల్, శ్రీనివాస్, విజయ్, రాంరెడ్డి, బుచ్చయ్య, విజయ్, సాయికుమార్, మహేశ్, దామోదర్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గిరిబోయిన భాగ్యలక్ష్మి
- జిల్లాలో కొనసాగుతున్న అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం

జఫర్‌గఢ్ : సాగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ చిన్నారులు

బచ్చన్నపేట, జూలై 18 : గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని, పిల్లలను తప్పకుండా కేంద్రానికి పంపించాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం మండలంలోని గోపాల్‌నగర్, ఇటికాలపల్లి గ్రామాల్లో అమ్మమాట– అంగన్‌వాడీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో టీచర్లు పిల్లల తల్లిదండ్రులు, చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కవిత, మనోహర, టీచర్లు పస్తం లక్ష్మి, పర్వతం భాగ్యలక్ష్మి, కనకలక్ష్మి పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం : విద్యతోనే చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు సాధ్యమవుతాయని, అంగన్‌వాడీలు ఇక పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా మారనున్నాయని జిల్లా శిశు సంక్షేమ అధికారి జయంతి అన్నారు. అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లను ఆమె సందర్శించారు. పిల్లల ఎదుగుదలపై ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు నాణ్యతతో కూడిన ప్రాథమిక స్థాయి విద్య లభిస్తుందన్నారు. తల్లులు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు టీచర్లు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాగరంలో..

జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం గ్రామంలో అమ్మ మాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక మిషన్ స్కూల్ హెచ్‌ఎం సుభాషిణి హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, అంగన్‌వాడీ టీచర్లు విజయరాణి, నిర్మల, ఆయాలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : గోపాల్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి తదితరులు

లింగాలఘణపురం : అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లులతో మాట్లాడుతున్న సీడీపీవో

స్టేషన్‌ఘన్‌పూర్ : చాగల్లు రైతు వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రైతు సంక్షేమం పట్టని బీజేపీ

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఘనంగా రైతు రుణమాఫీ సంబురాలు

స్టేషన్ ఘన్‌పూర్/ రఘునాథపల్లి/ లింగాలఘణపురం/ పాలకుర్తి/ జనగామ రూరల్, జూలై 18 : నరేంద్ర మోడీకి రైతులన్నా, వ్యవసాయమన్నా పట్టింపు లేదని, రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించ లేదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి రూ.లక్షలోపు పంట రుణాలను మాఫీ చేసిన సందర్భంగా జిల్లాలో పలు చోట్ల జరిగిన రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతు వేదికల్లో లైవ్ వీడియో ద్వారా రైతులు కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారిపై చర్యలు తీసుకోకుండా, కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు ఎక్కడా ఆగకూడదనే ఉద్దేశంతో రుణమాఫీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లుతోపాటు రఘునాథపల్లిలో, లింగాలఘణపురంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అలాగే, పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూ న్సీరెడ్డి పాలాభిషేకం చేశారు. ప్రధాన చౌరస్తా నుంచి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. కాగా, జనగామ మండలంలోని గానుగపహాడ్‌లోని రైతు వేదికలో జరిగిన రుణమాఫీ సంబురాల్లో కలెక్టర్ రిజ్వాన్‌బాషా, భువనగిరి ఎంపీ చామాల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన ఆటో యూనియన్ కమిటీ ఇదే..

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 18 : మండలంలోని శివునిపల్లి గ్రామంలో గెస్ట్‌హౌస్ అడ్డా ఆటో యూనియన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజవెల్లి దయాకర్, గౌరవ అధ్యక్షుడిగా బూట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు పరమేశ్, ఉపాధ్యక్షుడిగా కడుదురి రమేశ్, కార్యదర్శిగా తాళ్లపల్లి వెంకన్న, కోశాధికారిగా కూరపాటి రాజు, సభ్యులుగా ఆకుల చంద్రమౌళి, చుక్క నరేశ్, ఎండీ షబ్బీర్, కాసర్ల అంజయ్య, మనబోతుల సోమయ్య, కలకోట యాదగిరి, ఉబ్బని శ్రీకాంత్, యాతం రాజు, కలకోటి జ్యోతి, ఆకుల రాజు, పెంతల అంజన్న, రంగు రజినీకాంత్, దిడ్డి వెంకటేశ్వర్లు, ఎన్నకూస రాజు, కొత్తపల్లి కోదండపాణి, కాసర్ల స్వామి ఎన్నికయ్యారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సరస్వతి

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

చిల్పూరు, జూలై 18 : హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లో ఈ నెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించనున్న ఫొటో ఎక్స్‌పో కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను చిల్పూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సరస్వతి గురువారం ఆవిష్కరించారు. ఫొటోగ్రాఫర్స్ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి కర్ణకంటి నాగరాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కీర్తి ప్రభాకర్, మండల మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రసాద్, మండల ఫొటోగ్రాఫర్లు పిట్టల రాకేశ్, నారగోని రాజశేఖర్, కనకం రఘు, అన్నం సంతోష్ పాల్గొన్నారు.

మీ సేవ సెంటర్ ప్రారంభం

చిల్పూరు, జూలై 18 : మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మీ సేవ సెంటర్ ను గురువారం తహసీల్దార్ సరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ సేవ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, మాజీ ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, ఉరడి సతీశ్, మీ సేవ నిర్వాహకుడు పిట్టల రమేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ విశాలాక్షి

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

బచ్చన్నపేట, జూలై 18 : మండలంలోని ప్రజలు సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. గురువారం బచ్చన్నపేట పంచాయతీ వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, కళాకారులు గణేశ్, సంజీవ, శంకర్, శ్రీనివాస్, సోమయ్య, కనకరాజు, చంద్రశేఖర్, రత్నం, రంజాన్‌బీ, పద్మ, చామంతి, స్వప్న పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై రాజమౌళి

'అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 18 : గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఏఎస్సై రాజమౌళి కోరారు. గురువారం మండలంలోని శివునిపల్లిలో సీఐ ముస్కు రాజు ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ముగ్దుం, పీసీలు కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.